# జెన్‌మనీ మొబైల్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ 'జెమో' ప్రారంభం

హైదరాబాద్: జెన్ మనీ బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జెన్ సెక్యూరిటీస్ 'జెమో' పేరుతో మొబైల్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఆదివారం ఇక్కడ లాంఛనంగా ప్రారంభించింది. సంస్థ వ్యవస్థాపకులైన కె.రవీంద్ర బాబు జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఒక కార్యక్రమంలో మొబైల్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించారు. జెన్‌మనీ మదుపర్లందరూ నేటి నుంచి 'మొబైల్ మార్కెట్ వాచ్' సౌకర్యాన్ని పొందవచ్చని కంపెనీ తెలిపింది. జీపీఆర్‌ఎస్ పరిజ్ఞానాన్ని కలిగిన ఫోన్ల ద్వారా జెమో సేవలను వినియోగించుకోవచ్చు. ఈక్విటీ, ఎఫ్ అండ్ ఓ, కరెన్సీ అండ్ కమోడిటీస్ ధరలతో పాటు స్టాక్- క్యాష్ బ్యాలెన్స్, నికర విలువ స్టేట్‌మెంట్, ఫండ్ హోల్డింగ్స్ వంటి వివరాలు మొబైల్‌లో చూసుకోవచ్చని వివరించారు.